కథ

“ఏమండీ! ఇప్పటికి పదిహేను రోజుల నుంచి కూర్చున్న చోటికి” టీలు, కాఫీలు పంపిస్తున్నాను. గంటలు గంటలు అలా దానిముందు కూర్చుంటున్నారు. ఒక్కటీ కుదరలేదా? అసలు మీరు నిజంగానే అన్నీ చూస్తున్నారా లేక నా పోరు పడలేక అలా కూర్చుని చూస్తున్నట్టు నటిస్తున్నారా?” కాఫీ కప్పు తెచ్చి కంప్యూటర్ టేబుల్ పక్కన పెడుతూ దండకం ప్రారంభించింది పరమేశ్వరి.

“అబ్బా...! కాస్సేపు నీ గోల ఆపుపరా! గుక్క తిప్పుకోకుండా అలా మాట్లాడుతూ ఉంటే, ఇక్కడ నా బుర్ర పనిచేయాలా?” విసుక్కున్నాడు సోమేశం.

కంప్యూటర్ పెళ్లి!

శారదాఅశోకవర్ధన్

“అదే... అదే అనొద్దన్నాను. ఏమిటా పిలుపు ‘పరా’కురా అంటూ. చిన్నప్పుడు అలా పిలిస్తే ఎప్పటికీ అలాగే పిలావాలా ఏం? అందుకే మేనత్త కొడుకూ ఒక మొగుడేనా?” అన్న సామెత పుట్టింది. అదే పైసంబంధం మనిషైతే పరమేశీ, ఈశీ అంటూ ముద్దుగా పిలుచుకునేవాడు. అసలు ఈ అమ్మమ్మలూ, బామ్మలూ ఉన్నారే, వాళ్లనాలి. వరస కలిస్తే చాలు ఉయ్యాల్లో పిల్లని పట్టుకుని, నీకు పెళ్లాం పుట్టిందిరా. అని చెబుతూ ఉంటారు. ఆ కుర్రాడు ఏదో రబ్బరు బొమ్మని చూసినట్టుగా దానికేసి చూసి బోసినవ్వు నవ్వుతాడు. ఉయ్యాల్లో పెళ్లికూతురు. చంకలో పెళ్లికొడుకూ...! పెద్దయ్యాక వాళ్ల ఇష్టా ఇష్టాలు తెలుసుకుని మాట్లాడదాం అన్న మాటేలేదు. అంతా వాళ్లిష్టమే, కనడం పెంచడం, పెళ్లి అంతా! ఆ తరవాత మాత్రం వాళ్ల అదృష్టం వాళ్ల ఖర్మ అని వొదిలేస్తూ ఉంటారు! పుట్టినప్పటి నుంచీ చూస్తూ, కలిసి ఆడుతూ, కలిసి పోట్లాడుతూ ఒక్క చోటే పెరిగిన వాళ్లకి రోజుకి పదిసార్లువీళ్లు కాబోయే మొగుడు పెళ్లాలు అంటూ ఉంటే ఇక జీవితంలో కొత్తదనం ఏముంటుంది? పెళ్లినాడు కూడా ఆ మాటలు అరిగిపోయిన గ్రామఫోన్ రికార్డ్లల్లాగే ఉంటాయి. ఒక్క ఆ రోజు కొన్ని ఘడియలు తప్ప, ‘ఓల్డ్ వైన్ ఇన్‌న్యూ బాటిల్’ అంటారే (పాత వైనే కొత్త సీసాలో) అలాగ. కట్టి కట్టి విడిచేసిన మాసిపోయిన గుడ్డల్లాగా, వినీ వినీ విసిగిపోయిన పాత మాటలే. కాఫీ కప్పుతో మంచంమీద కూర్చుంటూ అంది పరమేశ్వరి.

“ఓయ్.. ఓయ్... అయిందా నీ దండకం. పిచ్చి దానా? నీకింకా

నచ్చినవాడింకా దొరకలేదు!

బాలీవుడ్ నటి 'తబ్బూ' అని అందరూ పిలుచుకునే తబస్సుమ్ చెప్పిన జవాబులివి-

*** తోటి నటీమణులంతా దాదాపు పెళ్లి చేసుకుని స్థిరపడ్డారు కదా, నీ సంగతేమిటి?**

"నాకు బాగా నచ్చిన వాడింకా నా దృష్టిలోకి రానేలేదు. అయినా ఏడాదికో బాయ్ ఫ్రెండ్‌ను మార్చేసే రకాన్ని కానుగా! ఎవరితోనైనా స్నేహం చేస్తే మనస్సుతో చేస్తాను."

*** పదేళ్ల తరువాత నటిగా నిన్ను గురించి నువ్వేమనుకుంటున్నావు?**

"త్వరలో దర్శకత్వం చేస్తానేమో! లేదా పెళ్లాడి భర్తను కనిపెట్టుకుని వుంటూ, పిల్లలను పెంచుకుంటూ జీవితం గడిపేస్తానేమో. చెప్పలేను. పైగా ఈ రెండో పాత్ర నాకు అంతగా సూట్ కాదనుకుంటున్నా."

*** నీ అభిమాన నటి?**

"సుస్మితా సేన్. ఎప్పుడూ నవ్వుతూ వుండే పరిణతమనస్కురాలు. ఆమె నా దృష్టిలో ఓ సంపూర్ణస్త్రీ. ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొగలిగే మనఃస్థైర్యం గల వ్యక్తి."

*** 'దేవ్‌దాస్'లో పారో పాత్ర లభించివుంటే ఏం చేసేదానివి?**

"అందరూ ఆ దేవ్‌దాస్ వెంటే ఎందుకు పడ్డారు బాబూ? తరువాత తీయబోయే 'దేవ్‌దాస్' హిట్ కావాలనేముందీ? అయినా నేను పారోలా అనుభూతించలేను కనుక పారోను కాలేను సుమండీ!"

బుద్ధి రాలేదే.. ఇంకా చిన్నపిల్లవే... పరా అన్న పరమేశీ అన్నా, ఈశీ అన్నా పిలుపులో ఏముందే. పిలిచే గొంతులోని ఆర్ద్రత, అభిమానం, ప్రేమ అనేవి తామరతూడులోకనిపించని దారప్పోగులా ఉన్న నారలా ఉంటుందే, అదే అసలైన ప్రేమ. అది కనిపించదు కానీ హృదయాన్ని తాకుతుంది. 'డార్లింగ్, స్వీటీ' అంటూ పిలవగానే సరా.. లోపల ఆర్ద్రత, అభిమానం లేని ఆ పిలుపు పెదవిపై పూసిన తీపి వంటకంలా నాలికతో స్పృషిస్తే క్షణం తీపి తగుల్తుతుందే తప్ప. నోట్లోఉన్న కడుపులోకి జారిన వంటకం రుచిలా, తనివి తీరుతుందా?" "చాల్లెండి. నోరు విప్పితే చాలు. ఉపమానాలూ, ఉపోద్ఘాతాలు లెక్కలేనన్ని చెప్తారు. ఇది మనకి, అలవాటైపోయింది" కాఫీ కప్పు నోట్లో పెట్టుకుని సిప్ చేస్తూ అంది పరమేశ్వరి. "కరెక్టుగా చెప్పావు 'పరా'...? నేనంటూ వుంటాను నువ్వు వింటూ వుంటావు. నువ్వంటూ ఉంటావు నేను వింటూ ఉంటున్నాను. అందుకే మనం హాయిగా నలభైయేళ్లనుంచి సంసారం చేస్తున్నాం. లేకపోతే ఏముంది? నువ్వటూ, నేనిటూ... విడాకులూ, విడిపోవడాలు... అంతే!

మూతి బిగించి ఇటూ అటూ వెక్కిరిస్తున్నట్టు తిప్పి, మీరెన్ని చెప్పండి. నా కూతురికి మాత్రం, విదేశీ సంబంధం మాత్రమే చేస్తాను. నా చిట్టితల్లి ముద్దూముచ్చట లన్నీ తీరాలి. అది డాలర్లలో తేలిపోవాలి."

"హూఁ... లక్షాధికారైన లవణ మన్నమెకాని, మేలిమి బంగారు మింగబోడు... వూ.. వూ... వూ.. ఆ.. ఆ... ఆ.." అంటూ పద్యాన్ని రాగయుక్తంగా పాడుతూ ఆటపట్టిస్తున్న సోమేశాన్ని, కొర కొరా చూస్తూ అక్కడి నుంచి వెళ్లిపోయింది పరమేశ్వరి. "అలిగితివ, సఖీప్రియ అలకమానవా?" అంటూ ఆమె వెనకాలే వంటింట్లోకెళ్లాడు సోమేశం. కళ్లు పెద్దవి చేసి 'ఏమిటీ పిచ్చి చేష్టలు' ఉరిమింది పరమేశ్వరి. "అమ్మో! సిగ గాబట్టి సరిపోయింది. అదే అప్పటిలాగా జడా జడగంటలూ ఉంటే చేతిమీద ఈపాటికి వాతలు పడేవి" అంటూ వెనకనుంచి ఆమెని గట్టిగా పట్టుకుని 'చూడు ఈ కాగితం' అంటూ చూపించాడు సోమేశం.

విసుక్కుంటూనే చూసింది పరమేశ్వరి.

"ఇంద్రనీల్!... వయస్సు ఇరవై ఎనిమిది సంవత్సరాలు? నెలకి ఇరవై అయిదువేల డాలర్లు! సంపాదన. ఉద్యోగం... సాఫ్ట్‌వేర్ ఇంజనీయర్.. కులం ఏదైనా ఫరవాలేదు. ఇండియన్ అయితే చాలు. చదువు డిగ్రీ ఉంటే చాలు. ఆస్తి పాస్తులతో సంబంధం లేదు. వెంటనే పెళ్లి జరిపించెయ్యాలి. మళ్లీ వారం ఇండియా కొస్తున్నాను. ఢిల్లీ లో వసంత్ కుంజ్‌లో గెస్ట్ హవుస్లో ఉంటాను. ఫోన్ నంబరు వివరాలు ఇస్తున్న చోటికి ఫోన్ చేసి సంప్రదించవచ్చు..."

పరమేశ్వరి కళ్లు చెదిరిపోయాయి. వైకుంఠంలో విష్ణుమూర్తిలా అనిపించాడు ఇంద్రనీల్... తన కూతురు సరిత సాక్షాత్ లక్ష్మీదేవిలా అనిపించింది.

'ఏ..మండీ!' ఎగిరి గంతేసింది పరమేశ్వరి. ఒకటి... రెండు.. మూడు... పదిసార్లు చదివింది. ఉక్కిరి బిక్కిరయిపోయింది. 'ఏమండీ! వారం రోజులవుతోంది. అతను ఢిల్లీకొచ్చేసుంటాడు. ఆ నెంబరుకి ఫోన్ చేసి మన వివరాలన్నీ చెప్పండి. లేకపోతే ఇంకెవరయినా కొట్టేస్తారు ఈ మంచి అవకాశాన్ని' తొందర చేసింది పరమేశ్వరి.

"అలాగే.. పరా! ముందు అతనిచ్చిన అడ్రస్‌కి అప్పుడే ఈ.. మెయిల్... చేసేశాను. ఇదుగో ఇప్పుడే... ఫోన్ చేస్తాను". అంటూ ఫోన్ దగ్గరికెళ్లాడు సోమేశం. పరమేశ్వరి మురిసిపోతోంది. తన స్నేహితురాలు విజయకూతురు టెక్సాస్ లో ఉంది. శమంతకమణి కూతురు లండన్‌లో ఉంది. లలిత కూతురు ఆఫ్రికా... అబ్బా.. తన కూతురు కూడా అమెరికాలో... అప్పుడే పెళ్లయిపోయినట్టూ సరిత కడుపుతో ఉన్నట్టు, తనూ సోమేశం పురిటికి అమెరికా వెళ్లినట్టు కలలు కనేస్తోంది పరమేశ్వరి. ఇదంతా వింటున్న సరిత మనసులో కూడా కొత్త ఆలోచనలు సుళ్లు తిరుగుతున్నాయ్. ఫోన్‌లో ఇంద్రనీల్ దొరికాడు. గంటసేపు మాట్లాడాడు సోమేశం, వివరాలన్నీనూ! తరవాత ఇంద్రనీల్

ఫోన్ చేశాడు. పరమేశ్వరి మాట్లాడింది. ఈసారి సరితని మాట్లాడించింది. మళ్లీ తను మాట్లాడింది. ఈ వారంలోగా కొన్ని వందలసార్లు ఈ ఫోను ఆ ఫోను మోగింది. అన్నీ ఫోన్‌లోనే పూర్తయ్యాయి. కేవలం ఒకసారి చూడాలన్న కుతూహలంతో సోమేశం పరమేశ్వరి, సరితని తీసుకుని ఢిల్లీ వెళ్లొచ్చారు. పరమేశ్వరికి రెక్కలొచ్చినంత సంతోషం. స్నేహితులందరికీ ఫోన్ చేసి చెప్పేసింది. సరిత అదృష్టానికి అందరూ మురిసిపోయారు. పెళ్లి ఒక వారం రోజుల్లో చేద్దామనుకున్నారు. కానీ, పెళ్లికొడుక్కి హఠాత్తుగా ఫోనొచ్చింది. టెక్సాస్ నుంచి కెనడాకి మారిపోయే అవకాశం. ఎప్పుడో కెనడాకి వెళ్లిపోవాలని నిశ్చయించుకున్న ఇంద్రనీల్ ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీకి, అప్లై చేస్తే ఆ ఉద్యోగం ఇప్పుడొచ్చింది. అందుకని అతడు మార్చిలో ముహూర్తాలు పెట్టుకుందామన్నాడు. మధ్యలో ఒక నెలే కదా సరేనన్నారు సోమేశంగారు.

పరమేశ్వరి ఆనందానికి అంతులేదు. అదృష్టం అంటే సరితదే! ఇంద్రనీల్‌కి తల్లీ తండ్రీ చిన్నప్పుడే పోయారట. అక్కచెల్లెళ్లు లేరు. వేరే అన్నదమ్ములు లేరు. మేనమామ గారింట్లో పెరిగి పెద్దయి. విదేశాలకి చదువుకోసం వెళ్లి అక్కడే స్థిరపడిపోయాడట. ఇప్పుడు మేనమామ కూడా లేడట. మేనత్తతో అంత పెద్దగా సత్‌సంబంధాలు లేవట. ఇవన్నీ విన్నాక పరమేశ్వరికి సరిత అంత అదృష్టవంతురాలు మరొకరు లేరనిపించింది. ఢిల్లీలోనే ఒకమంచిరోజు చూసి హోటల్ అశోకాలో తాంబూలాలు పుచ్చుకున్నారు సోమేశం దంపతులు. ఈ సందర్భంగా ఇంద్రనీల్ సరితకి ఇరవై తులాల బంగారం, పదివేల రూపాయల పట్టుచీర కొన్నాడు. పరమేశ్వరి పదివేల రవ్వల ఉంగరం తొడిగింది ఇంద్రనీల్‌కి. చక్కటి సూటు బూటూ కొన్నాడు సోమేశం. ఆ రోజంతా ఇంచుమించు చిన్న పెళ్లిలాగే అనిపించింది.

***

హైదరాబాద్ తిరిగొచ్చిన సోమేశంగారికి పరమేశ్వరికీ చేతినిండా పన్లే. సరిత ఒక్కగానొక్క కూతురు వారికి. కొడుకు ప్రణవ్ ఇంకా చదువుతున్నాడు ఐ.ఐ.టి. ఖరగ్‌పూర్‌లో ప్రతీరోజూ షాపింగులే. ఒక రోజు నగలూ, ఒక రోజు బట్టలు. ప్రతీ నిమిషం స్నేహితులతో బంధువులతో పెళ్లిమాటలే. రోజొక క్షణంలా జరిగిపోతోంది.

ఆ రోజు సోమేశం స్నేహితుడు పాపారావ్ వచ్చాడు బొంబాయి నుంచి. బొంబాయిలో పాపారావు పెద్ద ఇండస్ట్రియలిస్టు, బిజినెస్ మీద ప్రపంచం అంతటా తిరుగుతూ ఉంటాడు. ఆరోజు స్నేహితులిద్దరూ కబుర్లతోటే కడుపునింపుకున్నారు. దానికి తోడు పరమేశ్వరి చేసిన పండివంటలు జోడింపబడి భుక్తాయాసంతో మరిన్ని కబుర్లు అందులోనూ అన్నీ పెళ్లికబుర్లే. పాపారావు తను కెనడా కూడా వెళుతున్నానన్నాడు. వెంటనే తన కాబోయే అల్లుణ్ణి కలుసుకోమని ఇంద్రనీల్ అడ్రసిచ్చాడు. అల్లుడికోసం తయారు చేసిన లడ్డూలూ, మైసూరుపాకూ పంపించింది పరమేశ్వరి.

రెండు రోజుల తరువాత పాపారావు ఫోన్ చేశాడు కెనడా నుంచి, సోమేశం, పరమేశ్వరి ఆత్రంగా పరుగెత్తారు ఫోన్ దగ్గరకి. అంతే! సోమేశం మొహంలో కళతప్పింది. మాటలు తడబడ్డాయి. పరమేశ్వరి కంగారుగా అతణ్ణి పట్టుకుని సోఫాలో కూర్చోబెట్టింది. తన చేతిలోకి రిసీవర్ తీసుకుని చెవి దగ్గర పెట్టుకుంది. పాపారావు చెబుతున్నాడు. "ఒరేయ్! నువ్వు మోసపోయావురా. ఎప్పుడో పెళ్లయి ఇంద్రనీల్‌కి ఓ అమెరికన్ అమ్మాయితో పోయింది. అబ్బాయి పీటర్‌కి నాలుగేళ్లు. వాళ్ల ఇల్లూ సంసారం చూశాను. నేను నీ స్నేహితుడిలా కాక ఒక బిజినెస్ మాన్‌లా వెళ్లి కలుసుకున్నాను. మాటల్లో నాకర్థమయిందేమిటంటే, ఇక్కడ చదువుకుంటున్న రోజుల్లోనే అతనికి పెట్రీషియా అనే అమ్మాయితో స్నేహం ఏర్పడింది. అది పెళ్లికి దారితీసింది. కొన్నేళ్లు అందంగా జరిగిపోయింది జీవితం. రాను రాను అతనిలో అతని తెలుగుతనం బైటపడుతోంది. తనజాతి, తన అలవాట్లు, తన భోజనం గుర్తుకొస్తున్నాయి. అవి తీర్చుకోవడం కోసం, మరో సెటప్ పెడదామనుకున్నట్టున్నాడు. ఇక్కడ పెట్రీషియాతో సంబంధం తెంచుకోలేకపోతున్నాడు, పిల్లలు ప్రతిబంధకాలు. ఇదిరా సంగతి. పెళ్లయినా సరితని ఇండియాలోనే ఉంచేసేవాడో లేదా సవతి సంగతి ఇక్కడికికొచ్చాక చెప్పేవాడో మరి! ఏదేమయినా మీరు అదృష్టవంతులు, పెళ్లయి పోకుండానే విషయాలు తెలుసుకోగలిగారు" మరి వినలేక పోయింది పరమేశ్వరి. అమెరికా మోజు, పోటీతత్వం, పైపై మెరుగులూ అన్నీ మంచులా కరిగిపోయాయి. శుద్ధమైన ప్రేమ, అభిమానాలూ, బంధుత్వాలూ, మానవ సంబంధాలూ కళ్లముందు కదలాడాయి. చెంపల మీంచి జారుతూన్న కన్నీళ్లు గుండెని తడిపేశాయి. "ఏమండీ!" అంది హీన స్వరంతో! "పరా!" బాధపడుతున్నావా? తప్పు. మనం సంతోషించాలి, పోటు పడకుండా బయటపడినందునకు. పాపారావు మన పాలిటి దేవదూత. లేకపోతే సరిత బతుకూ ఏమయిపోయేది?" కండువాతో కళ్లు తుడుచుకుంటూ అన్నాడు సోమేశం.

"అవునండీ! ముక్కూ మొహం తెలీకుండా ఎక్కడో వేలమైళ్ల దూరంలో ఉన్న వాళ్ల సంగతి విని, లేనిపోని ఆశలతో జీవితాలు పాడు చేసుకునేవాళ్లు నాలాగా ఎందరున్నారో! వాళ్లందరికీ ఇది కనువిప్పు. అందుకే అయిన వాళ్ల నడిగి అందరి సమక్షంలో అన్నీ తెలుసుకుని మన పెద్దవాళ్లు పెళ్లిళ్లు చేసేవారు. అది చాదస్తం గానూ, సనాతనం గానూ అనుకుని తీసిపారేస్తున్నారీ రోజుల్లో. నిమిషాలలో పెళ్లి, క్షణాలలో విడాకులు, అందుకనే నేటి యువతకి పెళ్లంటే విరక్తి కలుగుతోంది. పెళ్లి లేకుండా బతకలేమా అనే ప్రశ్నకూడా ఉద్భవిస్తోంది." అంది భర్త గుండెలమీద వాలిపోతూ.

"అవును పరా!" అంటూ ఆమె తలనిమిరాడు సోమేశం. ఆ పిలుపు "పరా" అని ఆమెకి కొండంత ఊరటనిచ్చింది. ఆ పిలుపులో ఆప్యాయతా అభిమానం రంగరించిన అమృతంలా అనిపించింది. అలా ఎంతసేపుండి పోయిందో అతని కౌగిలిలో, గుండెలోని భారం తగ్గేవరకూ కన్నీరు తన మనసులోని మలినవు ఆలోచనలను కడిగి ప్రక్షాళనం చేసేంతవరకూ! ■

బయో-డాటా ఇలాగుండాలి

ఉద్యోగాల కోసం తెల్ల కాయితం మీద చక్కగా బయో-డాటా రాసి లేదా టైప్ చేయించటం అందరికీ తెలిసిన సంగతే. కానీ ఇటీవల చైనాలో బయో-డాటా రాసివ్వటంలో ఓ కొత్త పద్ధతిని కనుక్కున్నారు యువతులు. ఉద్యోగాలు కచ్చితంగా పొందాలనే కోరికున్నవారు శరీరం పైభాగాన ఆచ్ఛాదన లేకుండా పోజులిచ్చి ఆ ఫోటోను, ముందు కాయితం మీద అచ్చు వేయించి కింద బయో-డాటా వచ్చేలా చూసుకుంటున్నారు. 'చైనా మార్నింగ్ పోస్ట్' అనే పత్రికలో ఈ సమాచారం ప్రచురితమైందట. నానాజింగ్‌కు చెందిన ఓ అమ్మాయి. "ఇలా చేస్తే బయో-డాటా మరింత ఆకర్షణీయంగా తయారవుతుంది కదా! పైగా బయోడాటాలో తాగుడు, డాన్సులూ, గట్రా చేయటం నా హాబీల్లో కొన్నని కూడా రాసుకున్నాను" అందట. ఆ అమ్మాయికి ఉద్యోగం వచ్చిందో రాలేదో మనకు తెలియదు కానీ, పసందైన వార్త మాత్రం తెలిసింది.